RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 144 బుధవారం మార్చి 19 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# రేణుక ఎల్లమ్మను దర్శించుకున్న కల్వకుంట్ల వంశీధర్ రావు

**-సిద్దిపేట పట్టణంలోని శ్రీ మహా రేణుక ఎల్లమ్మ దేవి 49వ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కె.వి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కల్వకుంట్ల వంశీధర్ రావుకుగీత పారిశ్రామిక సహకార సంఘం వారు ఘన స్వాగతం పలికారు**





మనప్రజాప్రతినిధి//సిద్దిపేట:ఎల్లమ్మ ఆలయంలో అంగరంగ వైభవంగా 49వ వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కూడా భక్తులు తరలివచ్చారు భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించి మనోబీ ష్టాలు నెరవేరుతాయని నమ్మకం తనను బిడ్డగా భావించే భక్తులను కన్నతల్లిగా అనుగ్రహిస్తుంది ఆ ఎల్లమ్మ తల్లి పిలిస్తే పలికే చల్లని తల్లి ఎల్లమ్మ గుడిలో పాలాభిషేకం మరియు ప్రత్యేక పూజలు చేశారు కల్వకుంట్ల వంశీధరావు మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ దేవి 49వ వార్షికోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు, తెలంగాణలో ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కె.వి.ఆర్ ఫౌండేషన్ సభ్యులు,గీత పారిశ్రామిక సహకార సంఘం వారు, భక్తులు తదితరులు పాల్గొన్నారు



